ఐసీయూలో రూపీ

- డాలర్ దెబ్బకు రోజుకింత పడిపోతున్న మారకపు విలువ
- మరో 4 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 85.15కు చేరిక

ముంబై, డిసెంబర్ 24: డాలర్ దెబ్బకు రూపాయి ఏమాత్రం నిలబడలేకపోతున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీతో పోల్చితే భారతీయ కరెన్సీ మారకం విలువ మళ్లీ ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది మరి. మంగళవారం మరో 4 పైసలు పడిపోవడంతో మునుపెన్నడూ లేనివిధంగా 85.15 వద్దకు చేరింది. దీంతో ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజ్‌లో గత 4 రోజులుగా రూపీ 85పైనే ఉంటున్నట్టైంది. గత గురువారం తొలిసారి 85 మార్కును దాటిన విషయం తెలిసిందే. సోమవారం కూడా 7 పైసలు నష్టపోగా.. ఈ రెండు రోజుల్లో 11 పైసలు కోల్పోయింది.

పతనం వెనుక..

డిసెంబర్ నెల ముగుస్తుండటంతో దేశీయ మార్కెట్‌లోని దిగుమతిదారులపై చెల్లింపుల ఒత్తిడి ఉంటుందని, ఈ క్రమంలోనే డాలర్లకు పెరుగుతున్న డిమాండ్.. రూపీని మరింత బలహీనపరుస్తున్నదని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. పైగా జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రాబోతున్నారు. దీంతో మళ్లీ సుంకాల సమరం మొదలవుతుందన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఫలితంగా డాలర్ల కోసం భారతీయ దిగుమతిదారులు ఎగబడిపోతున్నారు. కాగా, ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరి దిశగా వెళ్తుండటం కూడా రూపీ కష్టాల్ని పెంచిందన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక దేశీయ మార్కెట్ల నుంచి ఆగని విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు సైతం పరిస్థితుల్ని ఇంకా దిగజార్చుతున్నాయి. మొత్తానికి రూపాయి పతనం.. దేశీయ దిగుమతుల్ని ఖరీదెక్కిస్తుండగా, ద్రవ్యోల్బణం, ద్రవ్య పరపతి, చివరకు దేశ ఆర్థిక వ్యవస్థల్నే ప్రమాదంలోకి నెడుతున్నది.

నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు

క్రిస్‌మస్ సందర్భంగా బుధవారం స్టాక్, ఫారెక్స్, కమోడిటీ మార్కెట్లకు సెలవు. దీంతో ఈ వారం ట్రేడింగ్ 4 రోజులకు పరిమితమైంది. ఇదిలా ఉంటే మంగళవారం సెన్సెక్స్ 67, నిఫ్టీ 26 పాయింట్లు క్షీణించాయి.

జోరుగా ఎయిర్ ట్రాఫిక్

గత నెల దేశీయంగా 12% పెరిగిన ప్రయాణీకులు • నవంబర్‌లో 1.42 కోట్లుగా నమోదు



న్యూఢిల్లీ, డిసెంబర్ 24: దేశంలో విమాన ప్రయాణీకుల రద్దీ పెరిగింది. దేశీయంగా ఎయిర్ ప్యాసింజర్స్ గత నెల దాదాపు 12 శాతం పెరిగినట్టు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసిన తాజా లెక్కలు చెప్తున్నాయి. దేశవ్యాప్తంగా ఆయా మార్గాల్లో భారతీయ సంస్థలకు చెందిన విమాన సర్వీసులు నవంబర్‌లో 1.42 కోట్ల మంది ప్రయాణీకులను మోసుకెళ్లినట్టు డీజీసీఏ వెల్లడించింది. ఈ ఏడాదితో పోల్చితే గత ఏడాది నవంబర్‌లో 11.90 శాతం తక్కువగా ప్రయాణీకులు నమోదయ్యారని పేర్కొన్నది. నాడు 1.27 కోట్లేనని తమ నివేదికలో డీజీసీఏ స్పష్టం చేసింది. ఇక ఈ ఏడాది అక్టోబర్‌లో విమాన ప్రయాణీకుల రద్దీ 1.36 కోట్లుగా ఉన్నది.

ఇండిగో టాప్

దేశీయ విమానయాన మార్కెట్‌లో ఇండిగో వాటా అత్యధికంగా 63.6 శాతంగా ఉన్నది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా (24.4 శాతం), ఆకాశ ఎయిర్ (4.7 శాతం), స్పైస్‌జెట్ (3.1 శాతం), అలయెన్స్ ఎయిర్ (0.7 శాతం) ఉన్నాయి. వీటిలో అలయెన్స్ ఎయిర్ మినహా మిగతా సంస్థల వాటా గతంతో పోల్చితే పెరగడం గమనార్హం. ఇదిలావుంటే ఈ ఏడాది జనవరి-నవంబర్ మధ్య దేశీయ విమానయాన సంస్థలు చూసిన ప్రయాణీకులు 14.64 కోట్లుగా ఉన్నారు. నిరుడు ఇదే సమయంలో 13.82 కోట్లుగా ఉన్నారు. దీంతో వార్షిక వృద్ధి 5.91 శాతంగా ఉన్నది.

ఆన్ టైమ్‌లో..

దేశీయ ఎయిర్‌లైన్స్‌లో ఆన్ టైమ్ పర్ఫార్మెన్స్ (ఓటీపీ)పరంగా ఇండిగో 74.5 శాతంతో అన్నింటికంటే ముందున్నది. బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, ముంబై విమానాశ్రయాల్లో నమోదైన రికార్డులనుబట్టి షెడ్యూల్ ప్రకారం నవంబర్‌లో ఎక్కువగా ఇండిగో విమాన సర్వీసులే నడిచినట్టు తేలింది. ముందుగా ప్రకటించిన సమయానికే ప్రయాణీకులకు అత్యధిక ఇండిగో విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని డీజీసీఏ తెలిపింది. ఈ విషయంలో ఆకాశ ఎయిర్ 66.4 శాతంతో రెండో స్థానంలో, స్పైస్‌జెట్ కూడా 62.5 శాతంతో ఫర్వాలేదనిపించింది. కానీ 58.9 శాతంతో అలయెన్స్ ఎయిర్, 58.8 శాతంతో ఎయిర్ ఇండియా చివర్లో నిలిచాయి. ఈ క్రమంలోనే గత నెల విమానాల ఆలస్యంతో సుమారు 2.25 లక్షల మంది ప్రయాణీకులు అసౌకర్యానికి గురైనట్టు డీజీసీఏ ప్రకటించింది. 624 మంది నుంచి ఫిర్యాదులు కూడా వచ్చినట్టు చెప్పింది. అలాగే విమానాల రద్దుతో 27,577 మంది ప్రయాణీకులు ప్రభావితమైనట్టు పేర్కొన్నది.

హైదరాబాద్‌దే హవా

ఈ ఏడాది పర్యాటకుల తాకిడి అత్యధికంగా ఉన్న నగరాల్లో హైదరాబాద్ ముందున్నదని తమ 'ట్రావెలోపీడియా 2024' వార్షిక నివేదికలో ఓయో తెలిపింది. మంగళవారం విడుదలైన ఈ రిపోర్టులో హైదరాబాద్ తర్వాతి స్థానాల్లో బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా ఉన్నట్టు తేలింది. ఇక రాష్ట్రాలపరంగా ఉత్తరప్రదేశ్ మొదటి స్థానాన్ని నిలబెట్టుకున్నది. ఈ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను చూసేందుకు ఎక్కువమంది టూరిస్టులు బుకింగ్ చేసుకున్నట్టు ఓయో తెలియజేసింది. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకలకూ డిమాండ్ బాగానే కనిపించిందని పేర్కొన్నది. కాగా, ఆధ్యాత్మిక యాత్రల పరంగా చూసినట్టైతే పూరీ, వారణాసి, హరిద్వార్ ముందు వరుసలో ఉన్నాయి.



సప్తగిరి 70 ఎంఎం ఏ/సి- ఆర్‌టిసి క్రాస్ రోడ్స్

ఏషియన్ కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ | SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్నన్‌ఘాట్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి | AMB ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ | AAA ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్నన్‌ఘాట్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | ఏ.ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | Cinepolis సుధ - శాలిబండ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | Cinepolis వీఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | అపర్ణ సినిమాస్ - వల్లగడ్డ | సీపీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | మహేష్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
PVR గలేరియా - పంజాగుట్ట | INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి | మహేష్ సినిమాస్ - ఖైరతాబాద్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | మహేష్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | INOX పత్మనెక్సిస్ మాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ప్రెస్టేజ్ స్క్వేమ్ - గచ్చిబౌలి | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | లక్ష్మీగణపతి - మియాపూర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | AMR ఎఎంఆర్ - మౌలాలి | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | MOVIETIME మూవిటైమ్ - అమీర్‌పేట్ | టివోలీ - సికింద్రాబాద్
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | పీవీఆర్ - ఆర్.సి.పురం
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ | షా కాంప్లెక్స్ - చింతల్
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్ | జెపి ఎ/సి - చందానగర్

తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | విజేత 70 ఎ/సి - బోరబండ
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ | శ్రీరమణ 35 - అంబర్‌పేట్
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ | పంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మీ 70 ఎ/సి - శంషాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | వెంకటేశ్వర - గుమ్మడిదల
అంబిలి 70 ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్

వరంగల్ జిల్లా
జెమిని ఎ/సి - వరంగల్ | వెంకట్రామ ఎ/సి - వరంగల్ | పీవీఆర్‌కె ఎ/సి - వరంగల్ | ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | అశోక ఎ/సి - హన్మకొండ | శాంభవి ఎ/సి - కాజీపేట్ | పృథ్వికామాంబిక - జనగాం | ముకుంద - మహబూబాబాద్ | కాకతీయ ఎ/సి - పరకాల | ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి | అశ్విని కళామందిర్ - ఘన్‌పూర్

ఖమ్మం జిల్లా
సాయిరామ్ ఎ/సి - ఖమ్మం | మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం | ఐబిజ్ భాస్కర్ ఎ/సి- భద్రాచలం | తారా ఎ/సి - పాల్వంచ | లలిత 70 ఎ/సి - ఇల్లందు | శాంతి 70 ఎ/సి - మధిర | సాయిబాలాజీ - సత్తుపల్లి

కరీంనగర్ జిల్లా
మల్టీప్లెక్స్ సినిమాస్ - కరీంనగర్ | ముక్తాఎఆర్‌శ్రీనివాస - కరీంనగర్ | SVC ప్రతిమా - కరీంనగర్ | శ్రీరామ ఎ/సి - జగిత్యాల | ఉర్మిళ ఎ/సి - గోదావరిఖని | పటేల్ 70 ఎ/సి - సిరిసిల్ల | అప్సరా ఎ/సి - జమ్మికుంట | కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల | శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్ | యస్‌ఆర్ శ్రీనివాస - మంథని

నిజామాబాద్ జిల్లా
ఉపేంద్రప్రసాద్ ఎ/సి - నిజామాబాద్ | పీవీఆర్ వేణు - నిజామాబాద్ | ప్రియ దీలక్ ఎ/సి - కామారెడ్డి | పీవీఆర్ జెఆర్ ఎ/సి - ఆర్మూర్ | వెంకటేశ్వర - బాన్సువాడ

మహబూబాబాద్ జిల్లా
వెంకటేశ్వర - మహబూబాబాద్ | సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్ | వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి

మల్టీప్లెక్స్ జిల్లా
SVC మల్టీప్లెక్స్ ఎ/సి - గద్వాల్ | రవి ఎ/సి - నాగర్‌కర్నూల్ | అశోక 70 ఎ/సి - కల్వకుర్తి | పత్మలక్ష్మీ ఎ/సి- అచ్చంపేట్ | భవాని ఎ/సి - కొత్తకోట | వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల | శివసాయి ఎ/సి - వనపర్తి | వెంకటరమణ ఎ/సి - మక్తల్

నల్గొండ జిల్లా
తిరుమల 70 ఎ/సి - నల్గొండ | శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ | ప్రసాద్ ఎ/సి - మిర్యాలగూడ | వెంకటేశ్వర ఎ/సి - కోదాడ | పద్మరామ్ సినిమాస్ - కోదాడ | జహీర్ ఎ/సి- కోదాడ | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | అంజలి ఎ/సి - సూర్యాపేట్ | మహేష్ 70 ఎ/సి- దేవరకొండ | భద్రాత్రి ఎ/సి - భువనగిరి

GLOBAL GLOBAL CINEMAS

రామకృష్ణ ఎ/సి - నకిరేకల్ | పి.బి.రామారావ్ - తిరుమలగిరి | అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్

అదిలాబాద్ జిల్లా
పటేల్ డీలక్స్ - ఆదిలాబాద్ | SVC జెమిని - మంచిర్యాల | రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్ జిల్లా
సాయిదత్త 35 ఎ/సి - మెదక్ | వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్ | మహేశ్వరి ఎ/సి - జహీరాబాద్ | పీకార ఎ/సి - సంగారెడ్డి | శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్ | మహేశ్వర ఎ/సి - సదాశివపేట్ | తరుణుల ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి జిల్లా
శాంతమహల్ - తాండూర్ | శైలజ ఎ/సి - వికారాబాద్ | మణికంఠ ఎ/సి - చేవెళ్ళ

పెస్కీ కాల్స్‌కు చెక్!

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: అవాంఛిత కాల్స్ లేదా ఆయాచిత వాణిజ్య ఎస్ఎంఎస్‌లు చెక్ పెట్టడానికి కేంద్రం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు, వచ్చే నెలలో వీటిని విడుదల చేయబోతున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖారే తెలిపారు. వాటాదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందించిన ఈ మార్గదర్శకాలు టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చెప్పారు. వ్యాపార సంస్థల పాత్రకు సంబంధించి మార్గదర్శకాల రూపకల్పనలో మంత్రిత్వ శాఖ కీలకంగా చర్చిస్తున్నదన్నారు.

క్విక్ కామర్స్‌తో కిరాణా స్టోర్లకు దెబ్బ

టెక్నాలజీ సహాయం అందించాలని కోరుతున్న రిటైలర్ల అసోసియేషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: క్విక్ కామర్స్ సేవలనుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవాలంటే కిరాణా స్టోర్లకు వెంటనే మెరుగైన సాంకేతిక సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రిటైలర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ఆర్ఏఐ) కోరుతున్నది. క్విక్ కామర్స్ సేవలను ఇప్పటికే స్విగ్గీ, బ్లింకిట్, జెప్టోలు ప్రారంభించాయని, దీంతో కొనుగోలుదారులు ఇంటికే పరిమితమయ్యే అవకాశాలున్నాయని, ఈ నేపథ్యంలో కిరాణా దుకాణాదారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉన్నదని, వెంటనే కేంద్రం జోక్యం చేసుకొని కిరాణా దుకాణాదారులకోసం ప్రత్యేకంగా టెక్నాలజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 42 రిటైల్ అసోసియేషన్ కింద 80 లక్షల మైక్రో, చిన్న మధ్యతరహా రిటైలర్లు ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే కిరాణా దుకాణాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని, నూతన కస్టమర్లను అవసరాలను తీర్చడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఇప్పుడు క్విక్ కామర్స్ కూడా ప్రవేశించడంతో వీటిపై పిడుగుపడినట్లు అయిందని ఎఫ్ఆర్ఏఐ ప్రతినిధి మిశ్రా తెలిపారు. కిరాణా స్టోర్ల కంటే క్విక్ కామర్స్ సంస్థలు అధికంగా రాయితీలు ఇస్తున్నాయని, అతిపెద్ద గిడ్డంగులు, అధిక కస్టమర్లు కలిగివుండటంతో వీటిపై ప్రతికూల ప్రభావం పడనున్నదన్నారు. క్విక్ కామర్స్ సంస్థలు ప్రవేశించడంతో పోటీ మరింత పెరిగిందన్నారు.

హోండా నయా ఎస్‌పీ 160

ప్రారంభ ధర రూ.1.21 లక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: ద్విచక్ర వాహన సంస్థ హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా.. దేశీయ మార్కెట్లోకి నయా బైకు 'ఎస్‌పీ160'ని పరిచయం చేసింది. హై-టెక్ ఫీచర్‌తోపాటు అధిక పనితీరుతో రూపొందించిన ఈ బైకు కస్టమర్లకు నూతన రైడింగ్ అనుభవం కల్పించేవిధంగా తీర్చిదిద్దినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. రెండు రకాల్లో లభించనున్న ఈ హోండా ఎస్‌పీ 160 మాడల్ సింగిల్ డిస్క్ ధర రూ. 1,21,951 కాగా, డబుల్ డిస్క్ ధర రూ. 1,27,956గా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ త్సుత్సుము ఒటాని మాట్లాడుతూ..కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా ఈ నూతన ఎస్‌పీ160ని రూపొందించినట్లు, బ్లూటూత్ కనెక్ట్‌తో టీఎఫ్‌టీ డిస్ప్లే ఉండటంతో నావిగేషన్ ఆధారంగా తాము వెళ్లాలనుకున్న చోటికి సులభంగా చేరుకోవచ్చునన్నారు.

ఉద్యోగ కల్పనపై దృష్టి సారించండి

- ప్రధానికి ఆర్థిక వేత్తల సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: వచ్చే సార్వత్రిక బడ్జెట్‌లో తీసుకునే నిర్ణయాలపై ప్రధాన ఆర్థికవేత్తలతో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉద్యోగ కల్పన, వ్యవసాయక ఉత్పాదకత, మౌలికసదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయించే నిధులు పెంచాలని ఈ సందర్భంగా ప్రధానికి ఆర్థికవేత్తలు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు, భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు, ముఖ్యంగా యువతలో ఉపాధిని పెంపొందించే వ్యూహాలు, ఆయా రంగాల్లో స్థిరమైన ఉద్యోగాలు సృష్టించడం వంటి అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని ఆర్థికవేత్తలు సూచించారు.

ఇంటికి వస్తూ మృత్యుఒడికి..

భైంసాటౌన్, డిసెంబర్ 24 : మండలంలోని మాటెగాం టోల్ ప్లాజా వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బొంతల గంగప్రసాద్ (36) మృతి చెందారు. రూరల్ ఎస్ఐ మాలిక్ తెలిపిన వివరాల ప్రకారం.. కుంటాల మండలం ఓల గ్రామానికి చెందిన గంగాప్రసాద్ భైంసాలో పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా మాటెగాం టోల్ ప్లాజా వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొట్టాడు. దీంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ఎస్ఐ తెలిపారు.

మేకల చోరీ

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్,24: ప్రాణంలా మేకలను పెంచుకుంటే గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని నిర్మల్ పట్టణానికి చెందిన జంతువుల ప్రేమికుడు, కూరగాయాల వ్యాపారి కరీంచౌశ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణానికి చెందిన కరీం చౌశ్ కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. మూడు మేకలను కొనుగోలు చేసి పెంచుతున్నాడు. కాగా సోమవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు మేకలను చోరీచేశారు. దీంతో మేకలు చోరీఅయ్యాయని మేకలు లేనిదే నాజీవితం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విధులకు ఆటంకం కలిగించినందుకు కేసు

నర్సాపూర్ (జీ), డిసెంబర్ 24: గొల్లమాడ గ్రామపంచాయతీ కార్యదర్శి లోక సంధ్యారాణి, పంచాయతీ సిబ్బంది పిప్పర సంతోష్, లావణ్య, నవీన్ సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లమాడలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. కాగా, పూసవార్ల తిరుపతి అనే వ్యక్తి అనవసరంగా గొడవ చేసి పంచాయతీకార్యదర్శి సంధ్యారాణిని బూతులు తిడుతూ తన విధులను ఆటంకపరిచాడని మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

పురుగుల మందుతాగి యువకుడు ఆత్మహత్య

గోద్‌మలే రాహుల్ (ఫైల్)

ఇంద్రవెల్లి, డిసెంబర్24 : మండలంలోని అంజీ గ్రామానికి చెందిన గోద్‌మలే రాహుల్(22)పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ దుబ్బాక సునీల్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం...అంజీ గ్రామానికి చెందిన గోద్‌మలే రాహుల్ కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మద్యం తాగి ఇంట్లో గొడవ చేసేవాడు. సోమవారం కూడా మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవ పడి చేను వద్దకు వెళ్లాడు. అక్కడ ఉన్న పురుగుల మందుతాగి ఇంటికొచ్చాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రైవేట్ వాహనంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి వైద్యం అందించారు. పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మి ఉన్నారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు

ఖానాపూర్, డిసెంబర్ 24: ఖానాపూర్ పీఏసీఎస్ అధ్వర్యంలో మండల రైతులకు యాసంగి సీజన్ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సీఈవో భూమి ఆశన్న మంగళవారం తెలిపారు. ఎంటీయు 1010 దొడ్డు రకం వరి సీడ్ 25 కిలోల బ్యాగు సబ్సిడీపై రూ. 995, ఆర్ఎన్ఆర్ సన్న రకం సీడ్ 25 కిలోలు రూ. 1094, కేఎన్ఎం1638 15 కిలోలు రూ. 603కు విక్రయిస్తున్నమని పేర్కొన్నారు. కావాల్సిన రైతులు తమ పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని సూచించారు.

విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న సోప పండరి

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

ముధోల్, డిసెంబర్, 24: మండల కేంద్రంలోని రభీంద్ర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై మంగళవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ సోప పండరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాదక ద్రవ్యాల వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. మాదకద్రవ్యాలు మనిషిని ఎలా నాశనం చేస్తాయో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణరావు పటేల్, భైంసా వర్కింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, పాఠశాల డైరెక్టర్ చైర్మన్, పోతన్న యాదవ్, భీంరావు దేశాయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రారంభం

బస్సుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కుంటాల, డిసెంబర్ 24: భైంసా డిపో నుంచి విట్టాపూర్, పెంచికల్‌పాడ్ గ్రామాలకు ఆర్టీసీ బస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు బస్సుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు లక్ష్మీ రమేష్, భోజబాయ్ దిగంబర్ పటేల్, గ్రామస్తులు లింగారెడ్డి, రవి, అశోక్, ముత్యం, గోపాల్ పటేల్, హనుమంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్ని రకాల ఆరోగ్య సేవలందించేందుకు చర్యలు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్,24: దివ్యాంగులకు అన్ని రకాల ఆరోగ్య సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. నిర్మల్ వైద్య కళాశాల దవాఖానలోని యోగా కేంద్రంలో మంగళవారం ఫైలేరియాతో, కుష్టు వ్యాధితో బాధపడుతున్న వారికి వెస్టర్న్ కంబోడ్స్‌ను మ్యాన్‌కైండ్ సంస్థ ఆర్థిక సాయంతో లెప్రా ఇండియా ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి గంగాదాస్, డీపీఎంవో రాజేశ్వర్, లెప్రా సొసైటీ ఫిజియో థెరపిస్ట్ కిషన్‌రావు, ఫణిందర్, సిబ్బంది, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వెస్టర్న్ కంబోడ్స్‌ను పంపిణీ చేస్తున్న అధికారులు

సర్వే నిధులు విడుదల చేయాలి

ఉట్నూర్, డిసెంబర్24 : ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నిధులను విడుదల చేయాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ ప్రవీణ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు వారి బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమచేయాలని కోరారు.

మతిస్థిమితం లేని వ్యక్తిని పట్టుకున్న బ్లూకోల్ట్ సిబ్బంది

100 డయల్‌తో కుటుంబ సభ్యుల చెంతకు

ముధోల్, డిసెంబర్, 24 : మతిస్థిమితం లేని వ్యక్తిని 100 డయల్‌తో కుటుంబ సభ్యుల చెంతకు చేరినట్లు ఎస్ఐ సంజీవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో మతిస్థిమ